# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 335 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.04.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రేవంత్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన సుప్రీం కోర్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

కోర్టు తీర్పు ఇచ్చేవరకు చిన్న పని జరిగినా, జిమ్ కార్బెట్ టైగర్ రిజర్వ్ కేసు (2023) ఆధారంగా సీఎస్ ను సస్పెండ్ చేసే అధికారం కూడా మాకు ఉంటుంది అక్కడ చెట్లు అన్ని నరికి ఏం చేస్తున్నారు? తిరిగి నాటుతున్నారా లేదా? మీరు వేసిన కమిషన్ లో అసలు ఫారెస్ట్ ఆఫీసర్ లేడు, మరి అక్కడ అధికారులు ఎందుకు ఉన్నారు? ఏప్రిల్ 16 లోపు వీటన్నిటికి సమాధానం చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి.

## తెలంగాణ చీఫ్ సెక్రటరీని జైలుకు పంపిస్తాం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల కొట్టివేతపై తెలంగాణ సీఎస్ పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం.


## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

### కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ



ములుగు మంగపేట మండలం నివాస్ న్యూస్ ఏప్రిల్ 3 ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గురువారంరోజు మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, అధ్యక్షతనలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి, రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ సీతక్క, విచ్చేసి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యాన్ని ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్న పార్టీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కూడా 1100 కు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు మన ప్రజా ప్రభుత్వంలో 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం అదేవిధంగా వరి వేస్తే ఉరే అని గతంలో అధికారంలో ఉన్న పార్టీలు చెబితే మన ప్రజా ప్రభుత్వంలో సన్నాలకు 500 రూపాయలు బోనస్ గా కూడా ఇస్తూ వరి సాగును ప్రోత్సహిస్తున్నాం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నాం, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తున్నది మన ప్రభుత్వం గత పది ఏళ్లలో ఇవ్వని ఉద్యోగాలు ఏడాదిన్నర కాలంలోనే ప్రజా ప్రభుత్వం ఉద్యోగ నియమాకాలు ఇచ్చింది అదేవిధంగా రాజీవ్ యువ వికాసం ద్వారా వేల మంది నిరుద్యోగులకు బాసట గా నిలువబోతుంది, 200 యూనిట్ల ఉచితకాలంటే ఇస్తున్నాం గల్లీలో రోడ్లు కరెక్టుగా ఉండాలని వేలకోట్ల రూపాయలతో నూతన సీసీ రోడ్లను మంజూరు చేసాం, అభివృద్ధిలో పరుగులు పెడుతున్న ప్రజా ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్తూ వాడ వాడ నా గడపగడప నా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను అందరూ కలిసికట్టుగా తన దృష్టికి తీసుకువచ్చిన వాటిని పరిష్కారం చేస్తానని మరొకసారి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను రవిచందర్ తో పాటు అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు హాజరయ్యారు.


## మంత్రులు, ఎమ్మెల్యేలు నెలకు 4 రోజులు పల్లె నిద్రలు చేయాలి సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'పల్లె నిద్ర' చేయాలని దిశానిర్దేశం చేశారు. నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్ పై మంత్రులతో సీఎం చర్చించారు. భవనాలను ఏం చేయాలన్న దానిపై చర్చించారు. మొదట మంత్రులంతా ఆ ప్యాలెస్ ను సందర్శించాలన్నారు. ఆ తర్వాత ఏం చేద్దామనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు.


## హెచ్ సి యు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేతపై స్టే విధించిన హైకోర్టు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

విచారణ ఏప్రిల్ 7 వరకు వాయిదా వేసిన హైకోర్టు ఈనెల 7 వరకు అక్కడ చెట్లు కొట్టివేయవద్దని హైకోర్టు స్టే కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెట్లు కొట్టివేత కొనసాగుతుందని ఆధారాలు చూపించిన పిటీషనర్ తరఫు లాయర్ నిరంజన్ రెడ్డి ఆధారాలు కోర్టుకు సమర్పిస్తున్న విద్యార్థుల మీద కేసులు పెడుతున్నారన్న పిటీషనర్ తరఫు లాయర్ నిరంజన్ రెడ్డి కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వంకు హైకోర్టు నోటీసులు.

## నేడు థాయ్ లాండ్ పర్యటనకు భారత ప్రధాని



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3 ప్రధాని మోదీ నేటి నుంచి రెండు రోజుల పాటు థాయ్ లాండ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆ దేశ ప్రధాని షినవత్రాతో భేటీ కానున్నారు. ఇవాళ సాయంత్రం బిమ్స్క్ సమావేశంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా థాయ్ రాజు మహా వజిరలాంగ్కమన్ను ప్రధాని కలవనున్నారు.

## జడ్జిలు తమ ఆస్తులు బహిరంగంగా వెల్లడించాలి సుప్రీంకోర్టు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**


న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 1న జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## సిఐడికార్యాలయానికి వచ్చిన పోసాని కృష్ణమురళి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

ప్రతి సోమ, గురు వారాల్లో సీఐడీ కార్యాలయంలో సంతకం చేయాలన్న కోర్టు. నెల రోజుల పాటు వారంలో రెండు సార్లు సీఐడీ కార్యాలయానికి హాజరు కావాలని కోర్టు తీర్పు చంద్రబాబును దూషించిన కేసులో బెయిల్ మంజూరు చేస్తూ నిబంధనలు విధించిన కోర్టు కోర్టు నిబంధనల మేరకు సంతకం చేసేందుకు సీఐడీ కార్యాలయానికి వచ్చిన పోసాని కృష్ణమురళి.

# సన్న బియ్యం పంపిణీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా నర్వ మండలం .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది...ఈ పథకాన్ని నర్వ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు

# మక్తల్ లో 6.న శ్రీ రామనవమి కళ్యాణ మహోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో.రాంలీల మైదానంలో ఈనెల 6వ తేదీన జరిగే కల్యాణ మహోత్సవం ఏర్పాట్లని పరశీలించిన మక్తల్ మాజీ ఉపసర్పంచ్ కట్టా సురేష్ గుప్తా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్ మార్కెట్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోలపల్లి నారాయణ మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కల్లూరి గోవర్ధన్ మల్లేపల్లి రవీందర్ బ్యాగరి సురేష్ నర్సింహ దాసరి నాగప్ప తదితరులు

# మాగనూర్ లో ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్




నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యం తగదని ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా నాయకులు నాయుమ్ అన్నారు. హెచ్సీయూ విద్యార్థుల నిర్బంధాన్ని నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను మాగానూర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులూ మాట్లాడుతూ అక్రమా నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరున్నారు ప్రభుత్వం ఈ నిర్ణయము వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తూ అలాగే ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సూర్య ప్రకాష్ అంబరీష్ తదితరులను అరెస్ట్ చేశారు.

# సీతారాముల కళ్యాణం కి 25000 వేలు విరాళం ఇచ్చిన ఠాకూర్ భవాని సింగ్



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ దమాయిగూడ మున్సిపల్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడ లో శ్రీరామనవమి పురస్కరించుకొని రాములవారి కళ్యాణానికి బండ్లగూడ వాస్తవ్యులు ఠాకూర్ భవాని సింగ్ 25000( అక్షరాల 25 వేల రూపాయలు) విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఊట్కూరు నరసింహ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు పోలు సంతోష్ గౌడ్ ఠాకూర్ గోవింద్ సింగ్, ఠాకూర్ శివపాల్ సింగ్, ఠాకూర్ బాలాజీ సింగ్, ఠాకూర్ విక్రమ్ సింగ్ గ్రామ పెద్దలు రామ భక్తులు పాల్గొన్నారు.

# కోనో కోర్పస్ చెట్లను తొలగించాలని కాప్రా డిప్యూటీ కమిషనర్ ని కలిసిన కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా కుషాయిగూడ

కాప్రా : కుషాయిగూడ ప్రధాన రహదారి మధ్యలో హరిత హారం పేరిట గత ప్రభుత్వం కోనో కార్పస్ మొక్కలను నాటడం జరిగింది. అయొక్క మొక్కలు పెరిగి పెద్దవయ్యి మహా వృక్షం లా తయారై కుషాయిగూడ ప్రజల ఆరోగ్యం మీద తీవ్ర చెడు ప్రభావం చూపుతున్నాయి. ఈ కోనో కార్పస్ చెట్ల వల్ల ఒక్క ఉపయోగం కూడా లేకపోవడమే కాకుండా ఈ చెట్లు విడిచే కార్బన్ డయాక్సైడ్ పీల్చడం వలన కుషాయిగూడ ప్రజలకు మరియు కుషాయిగూడ వర్తక వ్యాపారాలకు ఊపిరి తిత్తుల సమస్యలు గుండె సంబంధిత వ్యాధులు తలెత్తుతున్నాయి అని తెలుసుకొని నేడు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ని కలిసి ఈ యొక్క ప్రజల ఆరోగ్యలను దెబ్బ తీసే కోనో కోర్పస్ చెట్లను వెంటనే తొలగించి అట్టి ప్రదేశంలో మంచి అక్సీజన్ ఇచ్చే చెట్లను నాటవలసిందిగా కోరి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, క్యాత దినేష్, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ బహూకరించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్....





ఖమ్మం జిల్లా:-ఏప్రిల్ 3,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం నందు గల అంగన్వాడి కేంద్రాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ సందర్శించగ అక్కడున్న సమస్యలు అంగన్వాడి టీచర్ మేళ్ళచెరువు.దుర్గమ్మ ను అడిగి తెలుసుకొని స్కూల్ పిల్లలకు పప్పు వండుటకు కుక్కర్ అడగగా తన వంతు సహాయంగా తక్షణమే స్పందించి అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ ను బహుకరించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .ఈ సందర్భంగా అడిగిన వెంటనే సమస్యను తీర్చినందుకు అంగన్వాడి టీచర్ మరియు ఆయా లు సురేష్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,బ్రహ్మం, రవీంద్రా,నవీన్ తదితరులు పాల్గొన్నారు....

# ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి తన తల్లి దుర్మరణం

నివాస్ న్యూస్ కొత్తగూడెం

ఆటో డ్రైవరుకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే సాయి శ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.....2017 జూలై 4న తిరువూరు కు చెందిన బిస్తు లాల్ బహదూర్ తన కుమారుడగు ధన్ బహదూర్ ఏపీ 16 టీ వై 8651 ఏపీఈ ఆటో నందు తన భార్య బిస్తూ రమాదేవి తన వదిన పనగల జయమ్మ ను ఆటోలొ వ్యవసాయ భూముల ముంపు ప్రాంత పరిహారం తీసుకునుటకు ఆటోలొ కుక్కునూరు వెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో తిరుగు ప్రయాణంలో మద్దుకూరు దాటాక కట్టుగూడం మూలమలుపు వద్ద ఆటోను డివైడర్ కు అతివేగం అతివేగముగా అజాగ్రత్తగా వచ్చి ఆటోను డివైడర్ కు డాష్ ఇవ్వగా తన భార్య బిస్తూ రమాదేవి అక్కడికక్కడే చనిపోయినదని, వి. ఎమ్. బజారకు చెందిన తన వదిన పనగల జయమ్మ తన కుమారుడగు డ్రైవరు బిస్తూ ధన్ బహదూర్ కు తీవ్ర గాయాలైన అని అప్పటి అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఈ చంద్రమౌళి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా,అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీను దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 11 మంది సాక్షుల విచారణ అనంతరము బిస్తూ ధన్ బహదూర్ కు 7 నెలల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు ప్రసెక్యూషన్ ను జి.విశ్వశాంతి నిర్వహించారు.కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్కె.అబ్దుల్ ఘని కోర్టు పిసి ( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )కే. సురేష్ లు సహకరించారు.

# లావుడియా నందిని అజ్మీర అరవింద్ ఎంగేజ్మెంట్ కు హాజరైన కార్పొరేటర్ సిరంగి సునీల్ లావుడియా రవి నాయక్ జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్.





హనుమకొండ జిల్లా ఏప్రిల్ 3 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

హనుమకొండ జిల్లా గోపాల్పూర్ మినీ ఫంక్షన్ హాల్ లో ఈరోజు లావుడియా సరిత గణపతి కూతురు నందిని కి అజ్మీర శకుంతల కుమారుడు అరవింద్ ఎంగేజ్మెంట్ కు హాజరైన కార్పొరేటర్ సిరంగి సునీల్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా జ్యోతి బాలు నాయక్ శారద రాము నాయక్ చాందీ దాసు నాయక్ సరోజన విజయ రఘురాం లావుడియా వనిత గోవర్ధన్ విజయ హేమ నాయక్ పల్లవి రాజునాయక్ సరితగణపతి సునీత సునీల్ కల్పన గోపాల్ నాయక్ కవిత జైపాల్ కుమారి రాజు నాయక్ సుజాతఉదయ్ సింగ్ సంధ్య సందీప్ సరిత జల్ సింగ్ మమత సంతోష్ అజ్మేర ఆనంద రవి నాయక్ హాట్కర్ రజిత రాజన్న మాలోత్ సునీత హనుమంతు వేణు కిరణ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ పోరిక రాజన్న రవి భుక్య చరణ్ శిరీష రాందాస్ పీకి జగన్ జైపాల్ రంజిత్ రాజు నాయక్ జవహర్ లాల్ అజ్మేర వసంత చీమన్ నాయక్ సరిత సజన్ నాయక్ లత వెంకటేష్ రాజేష్ వెంకటేష్ అనిల్ పృధ్వి సురేష్ కళ్యాణ్ మొదలైన వారు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం

**అనుకూలం.282.వ్యతిరేకం 232- లోక్సభలో 12 గంటలపాటు సాగిన చర్చ**

**ఓటింగ్కు ప్రధాని మోడీ డుమ్మా**

**నేడు రాజ్యసభ ముందుకు బిల్లు- రాజ్యాంగ మౌలిక నిర్మాణంపై దాడి : ప్రతిపక్ష పార్టీల ఎంపీలు**

**దీన్ని ఇండియా బ్లాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది**

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

న్యూఢిల్లీ:వివాదాస్పద వక్ఫ్(సవరణ) బిల్లుకు లోక్సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై బుధవారం లోక్సభలో వాడీవేడీ చర్చ జరిగింది. 12 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం అర్ధరాత్రి దాటిన(12.58 గంటలకు) తర్వాత బిల్లు ఆమోదం కోసం స్పీకర్ ఓం బిర్లా ఓటింగ్ నిర్వహించారు. అనుకూలంగా 282 మంది సభ్యులు ఓటు వేయగా. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. బీజేపీ నేతత్వంలోని ఎన్డీయే పక్షాలు, ప్రతిపక్ష ఇండియా బ్లాక్లోని ప్రధాన పార్టీలు తమ ఎంపీలు అందరికీ విప్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్డీయే కూటమిలోని కొందరు ఎంపీలు క్రాస్ ఓటింగ్కు పాల్పడినట్టు సమాచారం.దీంతో కేవలం 50 ఓట్ల తేడాతో లోక్సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు లైన్క్లియర్ అయింది. అయితే ఈ బిల్లు గురువారం రాజ్యసభకు వెళ్లనుంది. ఈ బిల్లుపై చర్చకు ఎగువసభలో 8 గంటల సమయాన్ని కేటాయించారు.

రాజ్యాంగ మౌలిక నిర్మాణంపై దాడి ప్రతిపక్ష పార్టీల ఎంపీలు

రాజ్యాంగ మౌలిక నిర్మాణంపై వక్ఫ్ సవరణ బిల్లు దాడి చేస్తోందని, దీనిని ఇండియా బ్లాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును బుధవారం లోక్సభలో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చల్లో వివిధ పార్టీల నుంచి 35 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. 1970 నుంచి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసిందని, ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యూపీఏ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు తీసుకురాకపోతే, పార్లమెంట్ భూమిని సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు వివరించారు.

సమాఖ్య నిర్మాణంపై దాడి : గౌరవ్ గొగోయ్

ఈ సందర్భంగా జరిగిన చర్చలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ ఈ బిల్లు రాజ్యాంగంలోని నిబంధనలను నీరుగార్చే, మైనార్టీలను కించపరిచే, వారి హక్కులను తొలగించే, భారత సమాజాన్ని విభజించడం వంటి నాలుగు లక్ష్యాలతో ఉందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం పార్లమెంట్ను తప్పుదారి పట్టించిందని, ఈ విషయంలో గతంలో జరిగిన చర్చలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ బిల్లు మన సమాఖ్య నిర్మాణంపై దాడి చేస్తుందని అన్నారు. ఈ బిల్లుపై మైనార్టీ ప్రతినిధులతో తగినంతగా చర్చించలేదని పేర్కొన్నారు. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీలో నాలుగు సమావేశాలు జరిగాయని, వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ బిల్లు మహిళలకు హక్కులు ఇస్తున్నట్లు, ప్రస్తుతం చట్టం




మహిళలపై వివక్ష చూపుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి ప్రస్తుత చట్టంలో వితంతువులు సహా మహిళ రక్షణ, సాధికారత కోసం నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతిపక్షాల సూచనలను జాయింట్ పార్లమెంటరీ కమిటీ పరిగణనలోకి తీసుకోలేదని విమర్శించారు.

దేశ లౌకిక ప్రతిష్టను దెబ్బతీస్తుంది: అఖిలేష్ యాదవ్

ఈ బిల్లు విభజన లక్ష్యంగా ఉందని, దేశ లౌకిక ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రపంచానికి తప్పుడు సందేశం పంపుతుందని ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. బీజేపీకి తగ్గుతున్న ఓటుబ్యాంకును నిర్వహించడానికి ఈ బిల్లును తీసుకొచ్చారని విమర్శించారు. బీజేపీ తన విధానాల కారణంగా ఇప్పుడు పార్టీకి దూరంగా ఉన్న మద్దతుదారులను సంతృప్తి పరచాలని కోరుకుంటుందని అన్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్లో ఓట్ల శాతం తగ్గినందున, బీజేపీ ఓట్లను నియం త్రించ డానికి ప్రయత్నిస్తోందని దుయ్యబ ట్టారు. కొంత మంది సభ్యులు బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు చెప్పుకుంటున్నప్పటికీ, లోపల వారు సంతోషంగా లేరని అన్నారు. వక్ఫ్ బిల్లు తీసుకురావడం బీజేపీ రాజకీయ క్రీడ, ఇది వారి మత రాజకీయాలకు కొత్తరూపం అని విమర్శించారు.

వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటు లేదు: అమిత్షా

వక్ఫ్ సవరణ బిల్లుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, ముస్లింల మతపరమైన వ్యవహారాల్లో ఎలాంటి జోక్యం ఉండదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా భరోసా ఇచ్చారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరలకు చోటు లేదని స్పష్టం చేశారు. 'వక్ఫ్ చట్టం, బోర్డు 1995లో అమల్లోకి వచ్చాయి. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేరుస్తామని, వక్ఫ్లో జోక్యం చేసుకుంటామని కొందరు వాదనలు చేస్తున్నారు. మొదటగా వక్ఫ్ బోర్డులో ఏ ముస్లిమేతరులు ఉండరని నేను చెప్పదలచుకున్నాను. అలాంటి ప్రొవిజన్ ఏదీ ఇందులో లేదు. అలా చేయాలని కూడా మేము కోరుకోవడం లేదు. ముస్లింల మతపరమైన కార్యక్రమాల్లో, వాళ్లు విరాళాలుగా ఇచ్చిన ఆస్తుల్లో జోక్యం చేసుకుంటామనేది కూడా పూర్తిగా అపోహ. కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయి' అని అమిత్షా పేర్కొన్నారు. 2014 ఎన్నికలకు ముందు న్యూఢిల్లీలోని 123 వీఐపీ ఆస్తులను వక్ఫ్ బోర్డుకు కాంగ్రెస్ ఇచ్చింది. 2013లో కూడా వక్ఫ్ చట్టానికి సవరణలు చేయడంతో రైల్వే భూమిని వక్ఫ్కు ఇచ్చింది. జేడీయూ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇచ్చింది. జేడీయూ నేత, కేంద్ర మంత్రి లాలన్ సింగ్ మాట్లాడుతూ ఈ సవరణలు వెనుకబడిన, పేదలు, మహిళల ప్రయోజనాల కోసమే అని అన్నారు.

మద్దతు ఇచ్చిన పార్టీలు

బీజేపీ, టీడీపీ, జేడీయూ, శివసేన (షిండే), అప్నాదళ్, జనసేన, ఎల్జేపీ, జేడీఎస్, ఆర్ఎల్డీ, ఎన్సీపీ (అజిత్ పవర్)

వ్యతిరేకించిన పార్టీలు

కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే, టీఎంసీ, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్, ఎన్సీపీ (శరద్ పవర్), శివసేన (ఠాక్రే), వైసీపీ, ఆర్జేడీ, జెఎంఎం ఆఫ్ నేషనల్ కాన్ఫరెన్స్, ఐయూఎంఎల్, వీసీకేజీ , ఆర్ఎస్పీ, ఎంఐఎం

# కెసిఆర్ రాబోయే రోజులు బీఆర్ఎస్వే

**ప్రజలకు కాంగ్రెస్ మోసం అర్థమైంది రజతోత్సవ సభను జయప్రదం చేయాలి: కేసీఆర్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

హైదరాబాద్/గజ్వేల్/మర్కుక్, ఏప్రిల్ ,రాబోయే రోజులు బీఆర్ఎసవేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎసకు తిరుగుండదని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని అర్థం చేసుకున్నారని చెప్పారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫామ్హౌసలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్తగా హరీశ్రావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయకర్తగా వేముల ప్రశాంత్రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



ప్రత్యేక చొరవ తీసుకొని సభకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. పది లక్షల మంది తరలివచ్చే సభకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్రావు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్స్ ను అభినందించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి





నివాస న్యూస్ కొత్తగూడెం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి ఆదేశాను ప్రకారం పారా లీగల్ వాలంటీర్స్ బి.బిక్షమయ్య మరియు ఎం.జానకిరామ్ లు కాంట్రాక్టర్స్ కాలనీ పాల్వంచలో ఉన్న అగాపే స్కూల్ లో " మనో న్యాయ క్లినిక్ " ను ఏర్పాటు చేయడం జరిగింది.క్లినిక్ ను ఏర్పాటు చేయడం మొదలు అక్కడి సమస్యలను స్కూల్ టీచర్ క్రిసోలైట్ ను అడిగి తెలుసుకొని దరఖాస్తును స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందజేసి సమస్య పరిష్కారం అయ్యే అంత వరకు కృషి చేశారు. ఫలితంగా ఆగాపే స్కూల్ కు పైప్ లైన్ ద్వారా వాటర్ ట్యాప్ లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. పారా లీగల్ వాలంటీర్స్ తమ కార్యక్రమాలను సేవాభావం తో మరింతంగా విస్తృత పరచాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు,పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను తిరిగి పొందడానికి ఆరు నెలల గడువు పెంపు




నివాస్ న్యూస్ కొత్తగూడెం

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనల మేరకు పలు కేసులకు సంబంధించి జిల్లా పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను తిరిగి పొందడానికి ఆరు నెలల గడువు పెంపు.సరైన పత్రాలు చూపించి యజమానులు తమ వాహనాలను తిరిగి పొందే అవకాశం.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంబంధ ఉన్న 116 ద్విచక్ర వాహనాలు మరియు 10 ఇతర వాహనాలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం ఉంచినట్లు జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు. ఇట్టి వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను నేటి నుండి 6 నెలల లోపు పొందవచ్చునని ప్రకటనలో వెల్లడించారు.వాహనాల సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి,రుజువు పత్రాన్ని పొంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గసూచనల ప్రకారం.. ఈ అన్ క్లైమెడ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచినట్లు తెలిపారు. వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మోటార్ వాహనాల అధికారి కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ములుగు నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ఆహ్వానం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించేందుకు,ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమారి లక్ష్మి నర్సింహారావు ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి హాజరవడం జరుగుతుంది

సమావేశ వివరాలు:

తేదీ: ఏప్రిల్ 4, (శుక్రవారం) స్థలం: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ములుగు జిల్లాలి సమయం: ఉదయం :11గంటలకు

కావున ఈ సమావేశానికి నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు మండల కమిటి సభ్యులు, పి ఏ సి ఎస్ చైర్మన్లు డైరెక్టర్లు, మండల ముఖ్యనాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,మహిళా నాయకులు, గ్రామకమిటీల అధ్యక్షులు / యూత్ నాయకులు,సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొనీ విజయవంతం చేయగలరని కోరుతున్నాం..

## మదనపల్లి గ్రామంలో పేదల ఆకలి తీరుస్తున్న సన్న బియ్యం పంపిణీ!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ఆకలి అనేది సమస్య కాకూడదని, ప్రతి కుటుంబం కడుపునిండా భోజనం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మదనపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ చర్య పేదలకు గొప్ప ఆశాజ్యోతిగా మారిందని ములుగు జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జన్ను రవి మాదిగ అభినందించారు. "కూడు, గూడు, గుడ్డ అందరికీ చేరాలని ఆనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కలలు కన్న విధంగా, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీరుస్తూ, ప్రతి ఇంటికి సన్న బియ్యం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేయడానికి ముందుకు వస్తోంది. పేదల భవిష్యత్తును మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచడం మనందరి బాధ్యత," అని జన్ను రవి మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు కందగట్ల యాదగిరి, కోరిక దేవేందర్ నాయక్, పోరిక రామ్ కుమార్, జన్ను రవి మాదిగ, ఎంపీటీసీలు పోరిక బ్రదర్, కోనూరు రాజేందర్ గౌడ్, గ్రామ కార్యదర్శి నరసయ్య పాల్గొని, పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అన్నం పెట్టే ఈ సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలో మరో చారిత్రక ముందడుగుగా నిలుస్తోంది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల వల్ల గ్రామాల్లో హర్షధ్వానాలు వినిపిస్తున్నాయి. ఆహారం కోసం కష్టపడే రోజులు గడిచిపోయాయి అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజల ఆకలి తీర్చడానికి, తెలంగాణ ప్రభుత్వ ఈ మహత్తర కార్యక్రమానికి మనమంతా సంఘీభావం తెలపాలి.


## కేసీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

హైదరాబాద్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## చార్మినార్ నుంచి ఊడిపడిన పెచ్చులు





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

భాగ్యలక్ష్మి ఆలయం వైపు మినార్ నుంచి ఊడిన పెచ్చులు భయంతో పరుగులు తీసిన పర్యాటకులు ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు గతంలోలోనూ పెచ్చులు ఊడితే మరమ్మతులు చేసిన అధికారులు

## ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో మంత్రి పొంగులేటి పర్యటన





ఖమ్మం జిల్లా:ఏప్రిల్ 3,నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఏదులాపురం మున్సిపాలిటీ / ఖమ్మం రూరల్ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరుణిహాట్ లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, కస్నాతండాలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కాచిరాజుగూడెం, ఎం.వి.పాలెం, వాల్యా తండా గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

## ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తీసుకోవాలి తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

### ములుగుఏటూరునాగారం మంగపేటకన్నాయిగూడెం మండలాలు ములుగు జిల్లా తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ.





ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 3

ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన పేదలు అనేక ఇబ్బందులు గురయ్యారని, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సరిపడా సన్న వదలను రైతులు పండించారని, రైతులు పండించిన సన్న వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించి తిరిగి పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించడంతో రాష్ట్రంలో కేంద్రం లో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అదే తరహాలో పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించాలని నిర్ణయం చేసి మొదటి దఫాగా 6 వేలు ఇప్పటికే అందించడం జరిగిందని రానున్న రోజులలో మరో ఆరువేల రూపాయలు అందిస్తామని అన్నారు. కూలి పనికి వెళ్తున్న కూలీలు తమ పేర్లను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల లోని మహిళలు పలు వ్యాపారాలు చేసుకోవడానికి ఇప్పటికే జిల్లాలో 251 కోట్ల రూపాయలను అందించామని, 9 కోట్ల వడ్డీ రూపాలను వారి ఖాతాలో జమ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు రానున్న రోజులలో నూతన రేషన్ కార్డులను అందిస్తామని స్పష్టం చేశారు.

కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్

దివాకర టి. ఎస్. అన్నారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ

గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్మికోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మంగపేట, కన్నాయిగూడెం ( గ్రామం చింతగూడెం) కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు,

ఏటూర్ నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు రవీందర్ రెడ్డి, ఎం వేణుగోపాల్, ఎంపీడీవోలు రామకృష్ణ, రాజ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3 అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు. పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్ల పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# "ఒకే కుటుంబానికి పదేపదే రిజర్వేషన్ ఎందుకు?

## సమాన అవకాశాల కోసం కొత్త బిల్లు..!

హైదరాబాద్ ప్రతినిధి (నివాస్ న్యూస్) ఏప్రిల్ 3:

రిజర్వేషన్ విధానంపై దేశవ్యాప్తంగా చర్చలు మిన్నంటుతున్నాయి. అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ చేసిన సంచలన వ్యాఖ్యలు ఈ వివాదాన్ని మరింత ప్రాధాన్యం కల్పించాయి. ఆయన అభిప్రాయప్రకారం, ఒకే కుటుంబానికి తరతరాలుగా రిజర్వేషన్ వర్తించడం వల్ల పేదరికంలో ఉన్న ఇతర వర్గాలకు అవకాశాలు తగ్గిపోతున్నాయి.

సమాజంలో అసమానతలకు రిజర్వేషన్ విధానమే కారణమా?

చుంచు కుమార్ మాట్లాడుతూ, "రాజకీయ ప్రయోజనాల కోసం రిజర్వేషన్ వ్యవస్థను కొన్ని వర్గాలు స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నాయి. తరంతరాలుగా ఒకే కుటుంబంలోని వ్యక్తులు రిజర్వేషన్ ద్వారా ఉన్నత ఉద్యోగాలు పొందుతుంటే, మరికొన్ని వర్గాల ప్రజలు తిండికి కూడా లోటుగా పడుతున్నారు. ఇది సమాజంలోని అసమానతలను మరింత తీవ్రతరం చేస్తుంది" అని పేర్కొన్నారు.

ప్రధాని మోడీకి బహిరంగ లేఖ రిజర్వేషన్‌పై నూతన బిల్లు అవసరం!

ఈ సమస్య పరిష్కారానికి ఒకే కుటుంబానికి ఒకే సారి మాత్రమే రిజర్వేషన్ వర్తించాలనే కొత్త బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని చుంచు కుమార్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బహిరంగ లేఖ రాశారు.


"సమానత కోసం రిజర్వేషన్‌ను సమర్థంగా అమలు చేయాలి. అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. లేదంటే ఇది కొన్ని కుటుంబాల కోసమే పరిమితమైపోతుంది. రాజ్యాంగ ఉద్దేశ్యాలకు ఇది విరుద్ధం" – చుంచు కుమార్

పార్లమెంట్‌లో చర్చకు తెచ్చే సమయం ఆసన్నమా?

ఇప్పటికే ఈ అంశంపై మేధావులు, విద్యార్థి సంఘాలు, సామాజిక ఉద్యమకారులు స్పందిస్తూ పార్లమెంట్‌లో చర్చ జరిపి సరికొత్త రిజర్వేషన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది సామాన్యులకు సమాన అవకాశాలను అందించడానికి పెద్ద మార్గం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# హెచ్ సి యు భూముల రక్షణపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు


20:18

-2025 This petition was called on for hearin

'BLE MR. JUSTICE B.R. GAVAI
'BLE MR. JUSTICE AUGUSTINE GEORGE MASIH

er(s) :
Mr. K. Parameshwar, Sr. Adv. (A.C.)
Ms. Kanti, Adv.

ON being mentioned, the Court made the follo

O R D E R

Parameshwar, learned Amicus Curiae has

news items dated 02.04.2025 published

e newspapers, it depicts that a vast de

rried out in the Kancha Gachibowli fores

number of trees are being felled.

ews items shows that the authoriti

of long holidays over the weekend, h

felling the trees. Additionally, the for



1. చెట్ల తొలగింపుపై సుప్రీం కోర్టు స్టే

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) భూములలో ఉన్న 400 ఎకరాల అడవిని రక్షించేందుకు సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం అనుమతులు లేకుండా చెట్ల తొలగింపును చేపట్టడంపై తీవ్రంగా స్పందించిన సుప్రీం కోర్టు, ఈ పనులను తక్షణమే నిలిపివేయాలని స్టే విధించింది.

2. పర్యావరణ పరిరక్షణపై కోర్టు ఆగ్రహం

సుప్రీం కోర్టు(సుమో టో ) గా విచారణ చేపట్టి, పర్యావరణ మంత్రిత్వ శాఖ మరియు అటవీ శాఖల అనుమతులు లేకుండా చెట్ల తొలగింపు చేయడం ఎందుకు? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రకృతిని నాశనం చేయడం, అడవి జంతువులకు హాని కలిగించడం ప్రభుత్వ దురుద్దేశ్యమని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించింది. మూడు రోజుల్లో 100 ఎకరాల భూమిలో చెట్ల తొలగింపు ఎలా సాధ్యమవుతుందో చెపాలని తెలంగాణా సీఎస్ ను ప్రశ్నించింది.

3. తెలంగాణ ప్రభుత్వం పై ఆగ్రహం

సుప్రీం కోర్టు, ప్రభుత్వం చేపట్టిన చర్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు ఇప్పటికే స్టే ఇచ్చినా ప్రభుత్వ అధికారులు చెట్ల తొలగింపును కొనసాగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసింది అడవి పక్షులు, నెమళ్ళు, జింకలు, పాములు, తాబేళ్లపై ముప్పు పెంచే ఈ చర్యలను నిలిపివేయాలని ఆదేశించింది. నెల రోజుల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, ఆరు నెలల్లో పూర్తి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది.

4. హెచ్ సి యు విద్యార్థుల పోరాట విజయం

హెచ్ సి యు.విద్యార్థులు ఈ చెట్ల తొలగింపు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారు. లాఠీచార్జ్ లో గాయపడినా వెనుకడగు వేయలేదు. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు సహా పలు ప్రముఖులు చెట్ల తొలగింపును ఆపాలంటూ వినతిపత్రాలు సమర్పించారు. విద్యార్థుల పోరాటానికి మద్దతుగా సుప్రీం కోర్టు స్టే రావడంతో దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

5. పర్యావరణ పరిరక్షణపై ప్రజల నిబద్ధత

పర్యావరణ పరిరక్షణ, అడవి జంతువుల సంరక్షణకు తెలంగాణా ప్రజలు, విద్యార్థులు ఏకతాటిపై నిలిచారని పిట్టా శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మూగజీవాలపై ప్రేమ, అడవుల పరిరక్షణలో ప్రజలు తమ చైతన్యాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. ప్రభుత్వం చట్టాన్ని చేతిలోకి తీసుకుని చర్యలు చేపట్టడాన్ని సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టినట్లు వెల్లడించారు. హెచ్ సి యుఅడవులను రక్షించేందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు పర్యావరణ పరిరక్షణకు పెద్ద విజయంగా నిలిచాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం, తప్పుడు చర్యలపై కోర్టు గట్టిగా స్పందించడం, విద్యార్థుల పోరాటం విజయవంతమవడం ప్రకృతిని రక్షించేందుకు మన బాధ్యత ఎంత ముఖ్యమో నొక్కి చెబుతోంది.

# కంచ గచ్చిబౌలి స్థల వివాదంపై సుప్రీం కోర్టు తాత్కాలిక బ్రేక్స్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వేలం వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఆనుకుని ఉన్న ఈ భూములను వేలం వేయాలనే తెలంగాణ ప్రభుత్వంపై యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లతో పాటు సామాజిక వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లడంతో దేశ అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఈ భూము ల్లో చెట్లు కొట్టేస్తుండటంపై సుప్రీం కోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఈ భూముల వివాదంపై పూర్తి నివేదిక అందించాల్సిందిగా తెలంగాణ హై కోర్టును ఆదేశించింది. గురువారం మధ్యాహ్నం 3.30 గంటల్లోపు ఘటన స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించాల్సిం దిగా సుప్రీం కోర్టు తెలం గాణ హై కోర్టు జుడిషియల్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు జారీచేసింది. 3.45 గంటలకు ఈ పిటిషన్ పై మరోసారి విచారణ చేయనున్నట్లు సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. జస్టిస్ బి.ఆర్.గవాయి, ఏ.జి. మసిలతో కూడిన ధర్మాసనం ఈ తాత్కాలిక స్టే ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి ఆదేశాలు వెలు వడే వరకు కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతంలో చెట్లు కొట్టడానికి వీల్లేదని చెబు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శిని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది. 8 రకాల జీవరాశులకు కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతం ఆవాసంగా ఉందని కోర్టు దృష్టికి వచ్చిందనే విషయాన్ని కూడా ధర్మాసనం ఈ ఆదేశాల్లో పేర్కొంది.

# లోకల్ ఎమ్మెల్సీ నామినేషన్లకు రేపే లాస్ట్ డేట్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీఎన్నిక ఆసక్తిగా మారింది. రేపటితో నామినేషన్ల,గడువు ముగియనుండగా పోటీ విషయంలో ఇప్పటి వరకు ప్రధాన పార్టీలు ఎలాంటి నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించకపోవడం పొలి టికల్ వేడి పెంచుతోంది. బలాబలాల దృష్ట్యా అంతి మంగా పోటీలో ఎవరెవరు ఉండబోతున్నారు? మద్ధతు విషయంలో ఏ పార్టీ ఎలాంటి వ్యూహంతో ముందుకు రాబోతున్నది అనేది చర్చగా మారింది. హైదరాబాద్ స్థానిక కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 81 మంది కార్పొరేటర్లు, 29 మంది ఎక్స్ అఫిషియోలతో కలిపి మొత్తం 110 మంది ఓటర్లు ఉన్నారు. ఎంఐఎంకు 49 ఓట్లు, బీఆర్ఎస్ కు 25, బీజేపీకి 22, కాంగ్రెస్ కు 14 ఓట్లు ఉన్నాయి. దీంతో బలాబ లాలను బట్టి ఏ పార్టీ ఎలాం టి వ్యూహంతో రాజకీయం నడిపించబోతున్నది అనేది మరికొన్ని గంటల్లో తేలనుంది. హైదరాబాద్ ఎమ్మెల్సీ విషయంలో అధికార కాంగ్రెస్ ఎంఐఎం మధ్య చర్చలు తుదిదశకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది సిట్టింగ్ స్థానం కావడంతో తమకు మద్దతు ఇవ్వాలని అలా చేస్తే జీహెచ్ఎంసీ మేయర్ ఎన్నికల్లో సహకరిస్తామని, కాంగ్రెస్ కు ఎంఐఎం ఆఫర్ ఇస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ఎన్నికలో తమకే మద్దతు ఇవ్వాలని హైదరాబాద్ మేయర్ పీఠం ఇచ్చేలా ఎంఐఎంను కాంగ్రెస్ కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు పార్టీలో ఎవరు డ్రాఫ్ అవుతారు? ఎవరు పోటీలో నిలుస్తారనేది ఉత్కంఠగా మారింది

# ఇంతకీ వక్ఫ్ అంటే అర్థం ఏంటీ ?

## వక్ఫ్ సవరణ బిల్లు చుట్టూ రాజకీయం, ఇంతకీ వక్ఫ్ అంటే అర్థం ఏంటీ?

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 3**

దేశ వక్ఫ్ బోర్డు నిర్మాణంలో సవరణలు చేయడానికి ఉద్దేశించిన బిల్లుపై భారత పార్లమెంటు ఉదయం నుంచి చర్చిస్తోంది. బుధవారం (ఏప్రిల్ 2)న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును లోక్సభలో ప్రవేశ పెట్టారు. అందుకే గత కొంతకాలంగా ఈ బిల్లు పార్లమెంట్లో, బయట కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారత పార్లమెంటు దిగువ సభ అయిన లోక్ సభలో ప్రస్తుతం ఈ బిల్లుపై సుదీర్ఘంగా చర్చ జరుగుతోంది.

వక్ఫ్ అంటే ఏమిటి?

ఇస్లామిక్ చట్టంలో, వక్ఫ్ అంటే దేవునికి అంకితం చేసిన ఆస్తి. ఈ పదానికి లిటరల్గా నిర్బంధం అని అర్థం. కానీ ఇది కొన్ని ఆస్తుల యాజమాన్య హక్కులను తీసుకొని వాటిని మతపరమైన ప్రయోజనాల కోసం లేదా దాతృత్వానికి ఉపయోగించడం అనే ఆలోచనతో చెబుతారు. వక్ఫ్ కింద తీసుకున్న అటువంటి ఆస్తిలో నగదు, భూమి, భవనాలు మొదలైనవి ఏమైనా ఉండవచ్చు. వక్ఫ్ కింద ఉన్న ఆస్తులు శాశ్వతంగా పవిత్ర లేదా ధార్మిక ప్రయోజనాల కోసం కేటాయిస్తారు. ఈ ఆస్తుల నుంచి వచ్చే ఆదాయాన్ని మసీదులు, సెమినార్లు, ఆసుపత్రులు లేదా ధార్మిక సంస్థల నిర్మాణం, నిర్వహణ కోసం ఉపయోగించాలి. దీనిని మానవతా ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించవచ్చు.

వక్ఫ్ అంటే పూర్తి అర్థం ఏమిటి?

అరబిక్ పదం 'వక్ఫ్' అంటే అక్షరాలా నిర్బంధించడం, ఉంచడం లేదా కట్టబెట్టడం అని అర్థం. కాబట్టి ఆస్తిని శాశ్వతంగా దేవునికి (అల్లాహ్) కట్టబెట్టడంగా చెబుతారు. ప్రజలు తమ ఆస్తులను లేదా ఆస్తిని మతపరమైన లేదా సమాజ ప్రయోజనాల కోసం వక్ఫ్కు అంకితం చేయవచ్చు.

వక్ఫ్ అంటే ఎవరు?

వక్ఫ్ అంటే మతపరమైన ప్రయోజనాల కోసం ఆస్తిని అంకితం చేసిన వ్యక్తి అని అర్థం. వక్ఫ్ అనేది 'సదఖా జారియా'లో భాగం. ఇది ఇస్లామిక్ భావన. ఇది నిరంతర లేదా శాశ్వత దాతృత్వానికి సంబంధించింది. ఎందుకంటే



వక్ఫ్ మరణం తర్వాత కూడా వక్ఫ్ ప్రయోజనాలు కొనసాగుతాయి.

వక్ఫ్ రకాలు

వక్ఫ్లో మూడు రకాలు ఉంటాయి. 'ఖైరీ వక్ఫ్' ఇందులోకి పాఠశాలలు, మసీదులు, ఆసుపత్రులు వంటి ఆస్తులు వస్తాయి. సాధారణ ప్రజల ప్రయోజనం కోసం వీటిని ఉపయోగిస్తారు. 'అల్–ఔలాద్ వక్ఫ్' అనేది ఒకరి వారసులకు ఇచ్చే ఆస్తి. వాటిని నిర్వహించడంలో కానీ సంరక్షించడంలో కానీ విఫలమైతే మాత్రం దాన్ని ప్రజా ప్రయోజనం కోసం కేటాయిస్తారు. ఈ రూల్తోనే దీని వీలునామా ఉంటుంది. మూడవ రకం 'ముస్త్వరక్ వక్ఫ్'. ఖైరీ, అల్–ఔలాద్ వక్ఫ్ కలయికే ఈ మూడో రకం. ఇస్లామిక్ చట్టం లేదా 'షరియా' ప్రకారం, అనేక దేశాలు నిర్దిష్ట పరిపాలనా కింద వక్ఫ్లు నిర్వహించాయి.

వక్ఫ్ బోర్డుల పాత్ర ఏమిటి?

ముస్లిం సమాజంలో మతపరమైన, విద్యా, దాతృత్వ కార్యకలాపాల నిర్వహణ బాధ్యతను వక్ఫ్ బోర్డులు, ఇలాంటి సంస్థలకు కేటాయించారు. ఆస్తులు ఆదాయాన్ని రెట్టింపు చేయడం. వీటిని ముస్లిం సమాజానికి, ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం వక్ఫ్ బోర్డులు ఉపయోగించాల్సి ఉంటుంది. వక్ఫ్ ఆస్తులు, దానధర్మాలు తరచుగా మసీదులు, పాఠశాలలు, కళాశాలలు, మతపరమైన సెమినార్లు లేదా ఇతర విద్యా సంస్థలను నిర్మించడానికి, నిర్వహించడానికి ఉపయోగిస్తారు. ఈ ఆదాయం ఇస్లామిక్ మత సంస్థలకు మద్దతు ఇవ్వడానికి లేదా దాతృత్వ లేదా మానవతా సహాయానికి కూడా ఉపయోగపడుతుంది.

# వ్యవసాయ విజ్ఞాన వేదికగా అశ్వారావుపేట కళాశాల

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల వ్యవసాయ విజ్ఞాన వేదికగా రూపొందుతుంది. ఈ కళాశాల విద్యార్థులు పరిశీలన,పరిశోధనార్థం కళాశాల ప్రాంగణం సాగు చేస్తున్న అనేక పరిశోధనా పంటలు మెరుగైన ఫలితాలు ఇవ్వడం తో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పలుమార్లు ఈ క్షేత్రాలను సందర్శించడం తో బహు ప్రచారం జరిగింది. దీంతో ఔత్సాహిక రైతులు,పలు పాఠశాలల,కళాశాల విద్యార్థులు సందర్శించడం తో విశేష ఆదరణ లభిస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం ఖమ్మం జిల్లా లోని వైరా, ఎర్రుపాలెం లోగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఎర్రుపాలెం నుండి సుమారు 350 విద్యార్థినీ లు అశ్వారావుపేట కళాశాలలో క్షేత్ర సందర్శనకు వచ్చారు. పీఎం శ్రీ స్కూల్స్ కార్యాచరణలో భాగంగా ఈ కళాశాల క్రాప్ కెఫ్టేరియాలో వివిధ పప్పు దినుసుల,జొన్న, ప్రొద్దు తిరుగుడు,జంట సాల పద్ధతి లోని మొక్కజొన్న,ఏఈ ఎల్పీ విద్యార్థులు సాగు చేస్తున్న వివిధ కూరగాయల పంటల,కొబ్బరి లోని అంతర పంటలు,25 రకాల ప్రముఖ మామిడి జాతులు, అధిక సాంద్రత పద్ధతిలో మామిడి, మునగ సాగు, మొదలైనవి వీక్షించి, వ్యవసాయ సాంకేతికతను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ జే.హేమంత్ కుమార్, వ్యవసాయ విద్యా శాస్త్రవేత్తలు దీపక్ రెడ్డి, చరిత, లక్ష్మణ్, తేజస్వినిలు సాగు గురించి గురుకుల పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు సమత, కే.శ్రీలత, సిబ్బంది ఎస్.కే షాహిన్ సుల్తాన్, నాగలక్ష్మి, భవాని, శ్వేత, అనిల్ కుమారి, రాణి, సంధ్యా ప్రియాంక, చైతన్య, ధనలక్ష్మి, అరుణ, ఝాన్సి రాణి లు పాల్గొన్నారు.








# ట్రాక్టర్ బోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట :ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని చాగల్లు, జంగారెడ్డిగూడెం, నిడదవోలు, మరో 20 గ్రామాలకు చెందిన వేలాది మంది శ్రీరామనవమి యాత్రికులు అశ్వారావుపేట %–% బూర్గంపాడు రహదారిలో పాదయాత్రగా భద్రాచలం ప్రయాణిస్తున్నారు. అలసి పోయిన, నడవలేని కొందరు పాదచారులు ట్రాక్టర్ పై ప్రయాణిస్తున్నారు. మండలంలోని నందిపాడు, గాద్రాల స్టేజి మధ్యలో అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో చాగల్లుకు చెందిన కూచిపుడి మంజు అనే యువతికి ఎడమ కాలు పాదం పూర్తిగా తెగి పడిపోయింది. కలపర్తి గంగాభవాని అనే వృద్ధురాలుకి ఎడమ కాలు విరిగింది. కొండపల్లి శ్రీనివాసరావు అనే వ్యక్తికి కుడిచేతికి తీవ్రంగా గాయాలు కావటంతో అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రి కి తరలించి ప్రథమ చికిత్స అందించారు.

# ‘స్వర్ణ గ్రామం’ పేరుతో ఐఏఎస్ల పల్లె నిద్ర: సీఎం చంద్రబాబు



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధిస్వర్ణ గ్రామం పేరుతో ఐఏఎస్‌లు పల్లె నిద్ర చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం పలు అంశాలపై మాట్లాడారు. ప్రజలకు ఎంతో చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నామని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్?పై చర్చించారు. శాఖలకు స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్?ను ఎలా వినియోగించాలనే అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పొరుగు రాష్ట్రాల్లో నాలుగో వంతు కూడా అమలు చేయడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి శాఖ కేంద్ర పథకాలను అధ్యయనం చేసి రాష్ట్రానికి నిధులు వచ్చేలా ప్రయత్నం చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. రుషికొండపై భవనాలను ఏం చేద్దాం: రుషి కొండ ప్యాలస్?పైనా మంత్రులతో సీఎం చర్చించారు. రుషికొండపై జగన్ నిర్మించిన భవనాలను ఏం చేయాలన్న దానిపైనా మరోమారు చర్చించారు. మొదట మంత్రులంతా రుషి కొండ ప్యాలస్?ను సందర్శించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆ తర్వాత ఏం చేద్దామన్న అంశంపై మంత్రులు అభిప్రాయాలు చెప్పాలని సీఎం చంద్రబాబు తెలిపారు.ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం: గత ప్రభుత్వంలో ఓ పద్ధతి లేకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క టీటీడీలోనే 4000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమని స్పష్టం చేశారు. దీనిపై ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి, ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని సూచించారు.మనం అప్రమత్తంగా ఉండాలి: పాస్టర్ ప్రవీణ్ మరణంపై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని ప్రవీణ్ మరణం మిస్టరీ చేదనలో అవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మనం అప్రమత్తంగా ఉండకపోతే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని మండిపడ్డారు. చేసిన మంచి చెప్పుకోవటానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పీపీపీ విధానంతో డ్రీమ్ ప్రాజెక్ట్: పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పూర్తిచేయడం ద్వారా రాష్ట్రంలో కరవు కష్టాలు తీర్చడంతో పాటు తెలంగాణకు నీరు అవసరమైనా ఇవ్వొచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. తన డ్రీమ్ ప్రాజెక్టైన దీనిని పీపీపీ విధానంతో అనుకున్న సమయానికి పూర్తిచేసి తీరాలని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం సహకారం కూడా అందే అవకాశం ఉందని సహచర మంత్రులతో సీఎం తన అభిప్రాయాలు పంచుకున్నారు.

# న్యాయమూర్తుల ఆస్తులపై కీలక నిర్ణయం





న్యూఢిల్లీ,నివాస్ న్యూస్ ప్రతినిధిన్యాయ మూర్తుల ఆస్తుల వివరాలకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాల వెల్లడికి న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించడానికి న్యాయమూర్తులు అంగీకరించారు. న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు లభించిన నేపథ్యంలో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించడంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకరించారు. గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది. 2009లో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలని కొంతమంది పేర్కొన్నారు. దానిపై ఒత్తిడి పెరిగినప్పటికీ ఆస్తుల ప్రకటన అనేది స్వచ్ఛందంగా ఎవరైనా వెల్లడించవచ్చు కానీ... కచ్చితంగా వెల్లడించాలన్న నియమం లేదు. న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించి అనేక చర్చలు జరిగాయి. ఆ సమయంలో పలువురు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు ముందుకు వచ్చారు కూడా. కానీ మరికొందరు మాత్రం దాన్ని వ్యక్తిగత స్వేచ్ఛగా భావించారు. అయితే ప్రస్తుతం ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దీని వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉంది అనేది జడ్జిలు చెబుతున్నారు. న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం. ఇంతకు ముందు కేవలం సీబీఐ మాత్రమే ఆస్తుల వివరాలను వెల్లడించడం జరిగేది.. కానీ వాటిని వెబ్‌సైట్‌లో పెట్టలేదు. కానీ ఇప్పుడు సీజేఐ, ఇతర న్యాయమూర్తులు అందరూ కూడా తమ ఆస్తుల వివరాలను వెల్లడించాలని నిర్ణయించుకున్నారు.

# బయోగ్యాస్ ప్లాంట్లపై రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలి : వి.శ్రీనివాసరావు




విజయవాడ నివాస్ న్యూస్ ప్రతినిధి బయోగ్యాస్ ప్లాంట్లపై రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలో రిలయన్స్ కంపెనీ పెట్టనున్న 500 బయోగ్యాస్ ప్లాంట్లపై ప్రజలకు వాస్తవాలు నివేదించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. 2.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, 5 లక్షల ఎకరాల భూమి సేకరించనుందని తెలిపారు. ఈ ప్లాంట్ల కంపెనీకి వచ్చే లాభమెంత ? అందులో రైతులకు దక్కేదెంత ? తదితర వివరాలను రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా ప్రకటించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. దీనికి సంబంధించి క్రింది ప్రశ్నలను వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

1) లీజుల పేరుతో రైతుల నుండి తీసుకునే భూముల యాజమాన్యానికి భద్రత ఏమిటి ? దీనికి చట్టబద్ధత ఉందా ?

2) ఆ భూములపై ఆధారపడి జీవిస్తున్న పశువుల పెంపకందార్లు, వ్యవసాయ కూలీల పరిస్థితి ఏమిటి ?

3) ఈ ప్లాంట్లలో తయారయ్యే మిథేన్, కార్బన్‌డయాక్సైడ్ వల్ల ఉత్పన్నమయ్యే అనర్థాల నుండి ఇరుగు పొరుగు గ్రామాల ప్రజలకు భద్రత ఏమిటి ?

4) కనిగిరి నియోజకవర్గంలో ఒక ప్లాంటుకు పెడుతున్న పెట్టుబడి 3 నుండి 5 సంవత్సరాలలో మొత్తం తిరిగి వస్తుంది. ఆ తర్వాత కంపెనీకి 100 శాతం లాభాలు ఉంటాయి. రైతులకిచ్చే లీజు పెరుగుతుందా ? అయితే ఎంత

5) ప్రభుత్వ భూములకు లీజు ఎంత వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్ని తక్కువ లీజు ఎలా వసూలు చేస్తారు ?

6) రిలయన్స్ కంపెనీ బయోగ్యాస్ ప్లాంటుకి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఏమిటి? పూర్తి వివరాలు ప్రకటించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

7) కంపెనీ తయారు చేసే గ్యాస్, ఎరువుల్ని భూములు కోల్పోయిన రైతులకు, ఉపాధి లేని ప్రజలకు ఉచితంగా ఇస్తారా ? రాష్ట్ర ప్రజలకు సబ్సిడిపై గ్యాస్ అందిస్తారా ?

బీడు భూముల్లో పంటలు పండటం లేదన్న నెపంతో రైతుల భూముల్ని కంపెనీపరం చేయడం అన్యాయమని, చట్టవిరుద్ధమని అన్నారు. పి 4 పేరుతో అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అంటే ఇదేనా ? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టి కార్పొరేట్ పరం చేయడమేనా అభివృద్ధి ? భూసేకరణ చేయకుండానే కేవలం కొద్ది మొత్తంలో లీజు చెల్లించి భూములపై ఆధిపత్యం చెలాయించడానికి చట్టబద్ధత ఉందా ? అని నిలదీశారు. రైతులు శాశ్వతంగా భూములు కోల్పోయే ప్రమాదం ఉందని, కంపెనీలు లీజు చెల్లించకపోతే రైతులు రోడ్డున పడతారని వివరించారు. ఇదే రిలయన్స్ కంపెనీ కృష్ణాపట్నంలో 20 సంవత్సరాల క్రితం 2,500 ఎకరాలు తీసుకుని ఏ ప్రాజెక్టు పెట్టలేదని చెప్పారు. కాకినాడ, కోనసీమ జిల్లాలలో గ్యాస్ తవ్వితీస్తున్నా రిలయన్స్ స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించ లేదని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తోడ్పడలేదని చెప్పారు. పైగా ప్రజలు కాలుష్యంతో నానా ఇబ్బందులు పడుతున్నది వాస్తవం కాదా ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు. గ్యాస్‌పై ఆధిపత్యం వహిస్తున్న రిలయన్స్ రాష్ట్రానికి చౌకగా గ్యాస్ సరఫరా చేస్తుందా ? అలా చేస్తే కనీసం ప్రభుత్వానికి ఖర్చు లేకుండా ఉచిత గ్యాస్ ప్రజలకు అందించవచ్చునని అన్నారు. స్థానికులకు ఎంతమందికి ఉద్యోగాలిస్తారో ప్రకటించాలని కోరారు. మన రాష్ట్ర వనరుల్ని కొల్లగొట్టి రిలయన్స్‌కు లాభాలు కట్టబెట్టడం ఏమాత్రం న్యాయంగా లేదని చెప్పారు. అభివృద్ధి పేరుతో ప్రజల కళ్లు కప్పకుండా పూర్తి వాస్తవాలు ప్రకటించాలని కోరారు. అనంత అంబానీకి ఇచ్చిన మాటను 30 రోజుల్లో అమలు చేసిన నారా లోకేష్ ప్రజలకిచ్చిన వాగ్దానాలను 300 రోజులవుతున్నా ఎందుకు అమలు జరపలేదో చెప్పాలని అప్పుడు ఈ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పని చేస్తున్నదా లేక ప్రజల కోసమా అన్నది స్పష్టమవుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు వెల్లడించి, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని వి.శ్రీనివాసరావు కోరారు.

# కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం: భారత్



న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతోపాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వ్లల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

# రెడ్‌బుక్ దెబ్బతో వైసీపీ నేతల్లో..



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధిరాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మీ దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు.

అందులో వైసీపీ ఆరితేరింది

రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటుంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు.

కాగా.. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. నేటి నుంచి 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

# తెలంగాణలో వానలు - పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణ నివాస్ న్యూస్ ప్రతినిధి తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం కూడన్‌పల్లి సమీపంలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపడటంతో ఇద్దరు మహిళలు చనిపోయారు. నేటి నుంచి వచ్చే నాలుగు రోజుల వరకు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఒడిశా నుంచి కోమోరిన్ ప్రాంతం వరకూ ఉన్న ద్రోణి, చత్తీస్‌గఢ్‌లో ఏర్పడిన ఉన్నత వాయు చక్రవాత తుపాను ప్రభావంతో వాతావరణ మార్పులు చోటు చేసుకుంటాయని.. రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయన్నారు. ఇవాళ మధ్యాహ్నం 3 వరకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో పాటుగా దట్టమైన మేఘాలు కమ్ముకుంటాయని చెప్పారు.



ఇప్పటికే కొన్ని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# రామానాయుడు స్టూడియోకు షోకాజ్ నోటీసులు




విశాఖపట్నం:నివాస్ న్యూస్ ప్రతినిధి రామానాయుడు స్టూడియోలో నివాస స్థలాల అంశంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. రామానాయుడు స్టూడియోకు షోకాజ్ నోటీసులు

జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆర్పీ సిసోడియా ఆదేశించారు. తగినంత సమయం ఇచ్చి తరువాత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు

# దేవాదాయ శాఖ భూములను కాపాడండి. పరిశీలించి చర్యలు చేపడతామన్న కమిషనర్ రామచంద్ర మోహన్

## ఎమ్మార్పీఎస్ నాయకులకు హామీ ఇచ్చిన అధికారి

సింగరాయకొండ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 3. ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని దేవదాస్ శాఖ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి సనాతన ధర్మ పరిరక్షణ దేవాలయాల నిర్వహణ అభివృద్ధి కోసం దాతలు భూరి దానంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో ఉండే విధంగా ఇచ్చిన భూములు అన్యాక్రాంతం ఆక్రమణలకు గురి అవుతున్నా క్షేత్ర స్థాయిలో యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లో విఫలం అయిన సందర్భాన్ని నేరుగా దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్ గారి దృష్టికి ఎం ఆర్ పి ఎస్ సింగరాయకొండ నాయకుల బృందం తీసుకువెళ్ళింది. గురువారం ఎం ఆర్ పి ఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ, కొండపి నియోజకవర్గం సమన్వయకర్త రేణమాల మాధవ మాదిగ, సింగరాయకొండ మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్ మాదిగ, సూరపోగు మోజెస్ మాదిగ, పొనుగోటి ఉదయ్ కుమార్ మాదిగ లు దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయం లో రామచంద్ర మోహన్ ని కలిసి పాత సింగరాయకొండ శ్రీశ్రీశ్రీ యోగానంద లక్ష్మీ నారసింహ క్షేత్రం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం భూముల ఆక్రమణలు, అక్రమ లేఅవుట్ లు, నిర్మాణాలు, అన్యాక్రాంతం పై వారు కమీషనర్ తో చర్చించారు. సింగరాయకొండ గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నంబరు 605/ లో ఆక్రమణ కి గురి అయినా దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాలు, హెచ్చరిక లను లెక్క చెయ్యకుండా చేపట్టిన నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని భూమిని స్వాధీనం చేసుకోవాలని అదే విధంగా సహాయ కమీషనర్ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు పెట్టిన భూముల ను స్వాధీనం చేసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. ఎం ఆర్ పి ఎస్ నాయకుల బృందం తో చర్చించిన కమీషనర్ రామచంద్ర మోహన్ స్పందిస్తూ వరాహ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం కి సంబంధించి ఆక్రమణ కి గురై అక్రమ నిర్మాణం చేపట్టే సదరు భూమిలో జరుగుచున్న నిర్మాణాలను నిలిపి వేసి వెంటనే స్వాధీనం చేసుకోవాలని దేవాదాయ శాఖ గుంటూరు డిప్యూటీ కమిషనర్ కి ఆదేశాలు ఇచ్చి స్వయంగా పరిశీలిస్తానని కమీషనర్ హామీ ఇచ్చినట్లు వారు వివరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ భూమి ని ఎవరయినా ఆక్రమించినా,




అన్యాక్రాంతం చేసినా హెచ్చరిక గా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు ఎం ఆర్ పి ఎస్ నాయకులు పేర్కొన్నారు.

# హేళనగా మాటలు.. సమస్యలూ వినరు..

పల్నాడు జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి తమను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు ఇబ్బందులు పెడుతున్నారని కమిషనర్ ఎదుట 4వ డివిజన్ పారిశుధ్య కార్మికులు వాపోయారు. సమస్యలేమి చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. వారి తీరును నిరసిస్తూ బుధవారం పనులు మానేసి ఆందోళన చేపట్టారు. తమ పట్ల అధికారుల ప్రవర్తిస్తున్న తీరుపై నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (సిఐటియు, ఎఐటియుసి) ఆధ్వర్యంలో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై విశ్రాంతి కావాల్సిన కార్మికుల స్థానంలో బదిలీ కార్మికులకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఇన్‌స్పెక్టర్ రమాదేవి ప్రవర్తన కార్మికుల పట్ల సరిగా లేదని, హేళనగా అవమానకరంగా మాట్లాడుతున్నారని చెప్పారు. కార్మికుల సమస్యలు చెప్పినా వినడానికి అంగీకరించడం



లేదన్నారు. కార్మికుల పట్ల మేస్త్రీలు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దాడికీ యత్నిస్తున్నారని అన్నారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ చెప్పడంలో ఆందోళన విరమించి విధులకు హాజరయ్యారు.

# 'ఉపాధి' కూలీల ఆకలి కేకలు!

కడప.నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లాలో మద్దిమడుగు, బుగ్గద్యాం, ప్రొద్దుటూరు, కమలాపురం, కొండూరు, జమ్మలమడుగు, వేంపల్లి, మైదుకూరు నర్సరీలు ఉన్నాయి. టెర్రిటోరియల్ ఫారెస్ట్ విభాగం పరిధిలో బద్వేల్, చీకటివాండ్లపల్లి సహా మరో రెండు నర్సరీలు వెరసి నాలుగు నర్సీలు ఉన్నాయి. జిల్లాలోని 14 నర్సరీల్లో సుమారు 37 లక్షల మొక్కల పెంపకమే అటవీశాఖ లక్ష్యం. ఇందుకు అనుగుణంగా సోషల్ ఫారెస్ట్ అధికార యంత్రాంగం పరిధిలోని ఎనిమిది నర్సరీల్లో 33 లక్షలు, టెర్రిటోరియల్ ఫారెస్ట్ విభాగం నాలుగు లక్షల చొప్పున మొక్కల పెంపకం పనుల్ని చేపట్టాయి. ప్రతి ఏటా జూన్ నుంచి డిసెంబర్ వరకు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పంచాయతీల్లోని బంజరు, పడావు, ఇతర అనుబంధ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలను నాటాల్సి ఉంది. రూ.65 లక్షల కోసం నిరీక్షణ జిల్లాలోని సోషల్ ఫారెస్ట్, టెర్రిటోరియల్ విభాగాల కింద రూ.65 లక్షల వరకు విడుదల చేయాల్సి ఉంది. సోషల్ ఫారెస్ట్ కింద రూ.50 లక్షలు, టెర్రిటోరియల్ విభాగం పరిధిలో రూ.15



లక్షలు వరకు ఉన్నట్లు తెలుస్తోంది. వారానికి ఒకసారి ఉపాధి కూలీల ఖాతాల్లో వేజెస్, మెటీరియల్ నిధుల్ని జమ చేయాలి. 2025 జనవరి నుంచి నేటి వరకు ఇటువంటి పరిస్థితి కనిపించడం లేదు. వేజెస్, మెటీరియల్ పద్దుల్లో ఏఒక్క పద్దు కింద పైసా కూడా కూలీల ఖాతాల్లో జమ చేసిన దాఖలాల్లేవు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో నర్సరీల నిర్వహణకు కూ లీలు సహకరించని పరిస్థితి ఏర్పడింది. ఫారెస్ట్ అధికార యంత్రాంగానికి ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుని కూర్చుంది. రెండ్రోజుల కిందటి ఉగాది, రంజాన్ పర్వదినాల్లో నర్సరీ కూలీలు అర్ధాకలి, పస్తులతో కాలక్షేపం చేయాల్సి వచ్చిందని వాపోవడం ఆందోళన కలిగించింది.ఆన్‌లైన్‌తో తంటా! ఉపాధి బిల్లులను ఆన్‌లైన్ చేయాల్సి రావడం, చెల్లింపులకు నెలల తరబడి సమయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతకు ముందు క్వార్టర్ల వారీగా నిధులను విడుదల చేయడం పరిపాటి. ఎటువంటి ఇబ్బందులు తలెత్తేవికావు. నర్సరీల నిర్వహణ సజావుగా సాగేది. ప్రభుత్వ మారిన ప్రాధామ్యాల నేపథ్యంలో నర్సరీ బిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా నర్సరీల నిర్వహణలో నిధుల చెల్లింపుల సమస్య ఎదురవుతోంది. సోషల్ ఫారెస్ట్ అధికార యంత్రాంగం ఉపాధి హామీ నిధుల విడుదలపై దృష్టి సారించింది. ప్రభుత్వం సహకారం అందని నేపథ్యంలో ఉపాధి కూలీల ఖాతాలకు కూలి, మెటీరియల్ నిధుల విడుదలపై మల్లగుల్లాలు పడుతోంది.

# ఉపాధి హామీ పనుల కల్పనలో నిర్లక్ష్యం

అచ్చంపేట నివాస్ న్యూస్ ప్రతినిధి ఉపాధి హామీ కూలీల సమస్యపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేటలో బైక్ యాత్ర నిర్వహించారు. వీరభద్ర కాలనీలో ఉపాధి హామీ కూలీలతో సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడారు. జిల్లాలో 5 లక్షల 84 వేల 68 జాబ్ కార్డులుండగా ఇందులో 11 లక్షల 97 వేల 357 మంది కూలీలున్నారని చెప్పారు. వీరిలో 756 కుటుంబాలు మాత్రమే వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకుంటున్నాయని, మిగతా వారికి పనులు సరిగా చూపడం లేదని అన్నారు. కూలి సైతం సకాలంలో చెల్లించడం లేదన్నారు. పనుల కల్పనలో ఎస్సీ,



ఎస్టీలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. పని ప్రదేశాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. 100 రోజులు పని పూర్తి చేసుకున్న వారికి పనిదినాలు పెంచాలని, సమ్మర్ అలవెన్స్, పనిముట్లు, తాగునీరు, మజ్జిగ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. పనుల కల్పనలో రాజకీయ నాయకులు జోక్యం లేకుండా చూడాలని, వివక్ష పాటించకుండా అందరికీ పనులు చూపాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నరసరావుపేటలోని డిఆర్‌డిఏ కార్యాలయంలో పీడీకికి శనివారం నివేదిస్తామని, మేట్‌లు, కూలీలు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి.హనుమంతరావు, వై.వెంకటేశ్వర్లు, జె.భగత్‌సింగ్ పాల్గొన్నారు.


# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహర్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!


నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## నివాస్ న్యూస్ సినిమా

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.